## సీఎం అనుచిత వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి

మాట్లాడుతున్న మాజీ ఎంపీపీ శ్రీదేవిసుధీర్‌యాదవ్

వెంకటాపూర్/ములుగురూరల్/ గోవిందరావుపేట, ఆగస్టు 2 : అసెంబ్లీలో బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునీతపై సీఎం చేసిన అనిచిత వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి ములుగు మాజీ ఎంపీపీ శ్రీదేవిసుధీర్ యాదవ్ అన్నారు. శుక్రవారం బీఆర్ఎస్ కార్యాలయ ఆవరణలో పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు ఆదేశాల మేరకు మండల కోఆర్డినేటర్ పాలెపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. మహిళలపై గౌరవం లేకుండా అసెంబ్లీలో మాట్లాడటం సిగ్గుచేటన్నారు. ఉప ముఖ్యమంత్రి సైతం సీఎం చేసిన వ్యాఖ్యలను సమర్థించడం తెలంగాణ ఆడబిడ్డలను అవమానించడమేనని తెలిపారు. ఈ సమావేశంలో బీసీ సెల్ ములుగు జిల్లా అధ్యక్షుడు సురేందర్, నాయకులు మాసిపెద్ది సత్యనారాయణరావు, దాసరి రమేశ్, బానోత్ రవీందర్, శ్రీనివాస్‌రావు, రాములు, గడ్డమీది భాస్కర్, నగేశ్, కుమారస్వామి, కుమార్ పాల్గొన్నారు. గోవిందరావుపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షురాలు రాణి సీఎం రేవంత్ వ్యాఖ్యలను ఖండించారు. సమావేశానికి జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ గోవింద్‌నాయక్, మండల అడహక్ కమిటీ కన్వీనర్ నర్సింహనాయక్, వెలిశాల స్వరూప, సురేశ్, గట్టయ్య, రఘువీర్, ప్రసాద్, కృష్ణారెడ్డి, భద్రయ్య పాల్గొన్నారు. అలాగే వెంకటాపూర్ మండల కేంద్రంలో అసెంబ్లీ సభలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని అవమానించడం బాధాకరమని బీఆర్ఎస్ నాయకుడు నాని అన్నారు. సతీశ్, సంపత్ పాల్గొన్నారు.

## సింగరేణి పరిరక్షణకు ఐక్యంగా ఉద్యమించాలి

**సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వీరయ్య**

గణపురం/ కృష్ణకాలనీ, ఆగస్టు 2 : సింగరేణి పరిరక్షణకు ఐక్యంగా ఉద్యమించాలని, తెలంగాణ రాష్ట్ర సాధనలో సకల జనుల సమ్మెలా పార్టీలకతీతంగా ముందుకు రావాలని, సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎస్ వీరయ్య పిలుపునిచ్చారు. సీపీఐ (ఎం) ఆధ్వర్యంలో చేపట్టిన సింగరేణి పరిరక్షణ బస్సు యాత్ర శుక్రవారం జిల్లా కార్యదర్శి బందు సాయిలు ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం నుంచి మండలంలోని బస్వరాజుపల్లి, 8 ఇంక్లైన్ వరకు బైక్ ర్యాలీ కొనసాగింది. జిల్లా కేంద్రంలోని కాకతీయ ప్రెస్‌క్లబ్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం, అంబేద్కర్ సెంటర్‌లో కార్నర్‌మీటింగ్, గణపురంలో నిర్వహించిన గేట్ మీటింగ్‌లో వీరయ్య మాట్లాడారు. ఒకే కుటుంబం, ఒకే లక్ష్యం, ఒకే గమ్యం అనే విధంగా కుటుంబాలు సైతం ఉద్యమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వాలు వాటాదారులుగా ఉండి కూడా సింగరేణిని భవిష్యత్తు లేకుండా చేస్తున్నాయని తెలిపారు. మంచిర్యాల, రామకృష్ణాపూర్‌లో మూడేళ్లలో మొత్తం బావులు మూతపడ్డాయని తెలిపారు. శ్రావణపల్లి వేలంపాటకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితో సహా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హాజరై రిబ్బన్ కట్ చేశారని ఆరోపించారు. ప్రధాని మోడీ, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లా మెడలు వంచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆశయ్య, సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి మంద నరసింహారావు, భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శి కే రాజయ్య, నాయకులు ప్రసాద్, రాజయ్య, రాజేందర్, రహీం, కార్మికులు పాల్గొన్నారు.

కృష్ణాకాలనీ: మాట్లాడుతున్న వీరయ్య

## పీహెచ్‌సీని తనిఖీ చేసిన పీవో

మంగపేట, ఆగస్టు 2 : స్థానిక పీహెచ్‌సీని శుక్రవారం ఐటీడీఏ పీవో చిత్రా మిశ్రా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను పరిశీలించి పలువురు వైద్య సిబ్బంది గైర్హాజరైనట్లు గుర్తించారు. వారికి వెంటనే మెమోలు జారీ చేయాలని ఐటీడీఏ డిప్యూటీ డీఎంహెచ్‌వోకు సూచించారు. అసంపూర్తి నిర్మాణ దశలో ఉన్న బర్త్ వెయిటింగ్ రూమును పరిశీలించి, ఆసుపత్రి ఆవరణలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు ఎస్టిమేషన్ తయారు చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.

# 'స్వచ్ఛదనం-పచ్చదనం'ను పకడ్బందీగా నిర్వహించాలి

- శ్రమదానాల్లో ప్రజలను భాగస్వాములను చేయాలి
- భూపాలపల్లి, ములుగు కలెక్టర్లు రాహుల్ శర్మ, దివాకర



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి రూరల్/ ములుగు రూరల్, ఆగస్టు 2 : 'స్వచ్ఛదనం-పచ్చదనం' కార్యక్రమంలో గ్రామాలు, వార్డుల్లోని వ్యర్థాలు తొలగించి శుభ్రం చేయాలని జయశంకర్ భూపాలపల్లి, ములుగు కలెక్టర్లు రాహుల్ శర్మ, అధికారులను ఆదేశించారు. ఈ నెల 5 నుంచి 9వ తేదీ వరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్వచ్ఛదనం-పచ్చదనం' నిర్వహణపై శుక్రవారం భూపాలపల్లి కలెక్టర్ వీసీ, ములుగు కలెక్టర్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు 'స్వచ్ఛదనం-పచ్చదనం'పై వ్యాస రచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయాలన్నారు. గ్రామాలు, పట్టణాల్లో ఈ నెల 5 నుంచి 9 వరకు పారిశుధ్యం, వైద్య సేవలు, మంచినీటి ట్యాంకులు క్లీనింగ్, ప్రభుత్వ కార్యాలయాల్లో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పచ్చదనం పెంపునకు మొక్కలు నాటడం, జ్వర నియంత్రణ చర్యలు తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కలెక్టర్లు తెలిపారు. పారిశుధ్య కార్యక్రమాలను ముమ్మరంగా చేపట్టేందుకు ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వాములను చేయాలన్నారు. ఇందుకు గ్రామ, మున్సిపల్ వార్డుల స్థాయిలో టీములు ఏర్పాటు చేశామని తెలిపారు. ఎంపీడీవోలు, తహసీల్దార్‌లు, ఎంపీవోలు కార్యక్రమ విజయవంతంలో క్రీయాశీల పాత్ర పోషించాలని సూచించారు. అనంతరం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని వంద పడకల ఆసుపత్రిలో వైద్యాధికారుల క్యాంటీన్ ఏర్పాటు చేయనున్న భవనాన్ని కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు. ఔషధాలు భద్రపరిచే భవనాన్ని పరిశీలించి ప్రారంభానికి ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆవరణలో గడ్డి, పిచ్చి మొక్కలు తొలగించాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. వైద్యులతో మంత్రులు సమీక్ష నిర్వహించనున్న నేపథ్యంలో పేషంట్ అటెండెంట్ హాల్‌లో ఏర్పాట్లు చేయాలని సూచించారు. అనంతరం కలెక్టరేట్‌లో జిల్లా అధికారులతో మంత్రులు సమీక్ష నిర్వహించనున్నందున అందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ములుగు జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాల ప్రచార వాల్‌పోస్టర్లను కలెక్టర్ టీఎస్ దివాకర, అదనపు కలెక్టర్ శ్రీజ, డీఎఫ్‌వో కిషన్ జాదవ్ ఆవిష్కరించారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీపీవో నారాయణరావు, సీపీవో శామ్యూల్, డీఆర్డీవో నరేశ్, డీఎంహెచ్‌వో మధుసూదన్, ఆర్డీవో మంగీలాల్, పీఆర్ ఈ ఈ దిలీప్, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్‌రావు, డీఎస్పీ సంపత్ రావు, ఆసుపత్రి పర్యవేక్షకుడు డాక్టర్ నవీన్, ములుగు, డీడబ్ల్యూవో స్వర్ణలతా లెనినా, డీఎంహెచ్‌వో అప్పయ్య, డీఈవో పాణిని, సీడీపీవోలు శిరీష, ప్రేమలత, ముత్తమ్మ అన్ని మండలాల ప్రత్యేకాధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# గుడుంబా స్థావరాలపై దాడులు

**భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా సోదాలు**

కృష్ణకాలనీ/ కాటారం/ పలిమెల/ గణపురం, ఆగస్టు 2 : జిల్లాలో పోలీస్, ఎక్సైజ్ శాఖల అధికారులు గుడుంబా స్థావరాలపై శుక్రవారం సంయుక్తంగా దాడులు నిర్వహించారు. పెద్దకుంటపల్లిలో నిర్వహించిన దాడుల్లో సుమారు 300 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేశారు. కాటారం మండలం గంగారం, పలిమెల మండలం పలిమెల, పంకెన, మహాముత్తారం మండలం ప్రేమ్‌నగర్, పెగడపల్లి, మల్హార్ మండలం గాదంపల్లి, అడువాలపల్లి, మహదేవపూర్ మండలం కాళేశ్వరం, కన్నెపల్లి గ్రామాల్లోని గుడుంబాస్థావరాల్లో 1,200 లీటర్ల చక్కెర పానకాన్ని ధ్వంసం చేశారు. 33 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకొని 10 మందిపై కేసులు చేసినట్లు ఎక్సైజ్ ఎస్సై కిష్టయ్య తెలిపారు. అనంతరం గ్రామాల్లో గుడుంబాతో అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గుడుంబా అమ్మినా, తయారు చేసినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గణపురం మండలం బస్వరాజుపల్లి గ్రామంలో నిర్వహించిన సోదాల్లో 15 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకున్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ లేదని చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తూ అవసరమైతే పిడి యాక్ట్ నమోదు చేస్తామని వారు హెచ్చరించారు. దాడుల్లో జిల్లా టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రాజమ్మయ్య, కాటారం, మహదేవపూర్, భూపాలపల్లి సీఐలు నాగార్జునరావు, రాంచందర్‌రావు, నరేశ్‌కుమార్, ఎస్సైలు అభినవ్, చక్రపాణి, మహేందర్, తమషారెడ్డి, నరేష్, ప్రసాద్, రేఖ అశోక్, ములుగు ఎక్సైజ్ ఎస్సైలింగాగౌడ్, ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాటారం : బెల్లం పానకాన్ని పారబోస్తున్న పోలీస్, ఆబ్కారీ అధికారులు

**గుడుంబా నిర్మూలనకు పకడ్బందీగా చర్యలు : భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే**

భూపాలపల్లి రూరల్ : జిల్లాలో గుడుంబా నిర్మూలనకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని ఎస్పీ కిరణ్ ఖరే తెలిపారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో గుడుంబా స్థావరాలపై ఏక కాలంలో పోలీస్, ఎక్సైజ్ అధికారులు సిబ్బందితో కలిసి సంయుక్త దాడులు నిర్వహించినట్లు తెలిపారు. ఈ దాడుల్లో భూపాలపల్లి సబ్ డివిజన్ పరిధిలో ఏడుగురిపై, కాటారం సబ్ డివిజన్ పరిధిలో 10 మందిపై కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. నిషేధిత పదార్థాలు క్రయ విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గుడుంబా సంబంధిత సమాచారం ఇవ్వాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

## మెడికల్ కాలేజీ ప్రవేశాలకు అనుమతులు

ములుగురూరల్, ఆగస్టు 2 : ములుగు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేస్తున్న మెడికల్ కాలేజీకి ఈ ఏడాది ప్రవేశాలకు జాతీయ వైద్య మండలి అనుమతిచ్చినట్లు ప్రిన్సిపాల్ మోహన్‌లాల్ శుక్రవారం తెలిపారు. జూమ్ మీటింగ్ ద్వారా వారంలో మెడికల్ కాలేజీ అనుమతుల కోసం చేసిన ఏర్పాట్లను పరిశీలించిన జాతీయ వైద్య మండలి అధికారులు సంతృప్తి వ్యక్తం చేసి, 50 సీట్ల ప్రవేశాలతో అనుమతులు మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం 90 శాతం మేర అనుమతులు మంజూరయ్యాయన్నారు. జాతీయ వైద్య మండలి నుంచి లెటర్ ఆఫ్ పర్మిషన్‌తో పాటు రిజిస్ట్రేషన్ నంబర్ వచ్చినట్లయితే పూర్తి స్థాయిలో మెడికల్ కాలేజీకి అనుమతులు సాధించిన ట్లవుతుందని మోహన్‌లాల్ తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో 50 సీట్లతో ప్రవేశాలు జరగనున్నాయని ప్రిన్సిపాల్ వెల్లడించారు.

## కార్యకర్త కుటుంబానికి అండగా బీఆర్ఎస్

తాడ్వాయి, ఆగస్టు 2 : మండలంలోని లింగాలకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త ఊకె మోహన్ కుటుంబానికి బీఆర్ఎస్ నాయకులు ఆర్థిక సాయం చేశారు. ఇటీవల మోహన్ మృతిచెందగా, జిల్లా పరిషత్ చైర్మన్ బడే నాగజ్యోతి ఆదేశాల మేరకు.. శుక్రవారం మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు మల్లయ్య, నాయకులు పరామర్శించారు. వారి కుటుంబానికి క్వింటాల్ బియ్యంతో పాటు ఆర్థిక సాయం అందజేశారు. నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, నర్సింగారావు, కృష్ణ, వెంకన్న, రఫీక్, బాలరాజు, కన్నయ్య, సారయ్య ఉన్నారు.

## మంత్రుల పర్యటన ఏర్పాట్ల పరిశీలన

గణపురం, ఆగస్టు 2 : మండలంలోని మైలారం గుట్టపై శంకుస్థాపన చేయనున్న ఇండస్ట్రియల్ పార్కు వద్ద జరుగుతున్న ఏర్పాట్లను శుక్రవారం కలెక్టర్ రాహుల్‌శర్మ, ఎస్పీ కిరణ్‌ఖరే పరిశీలించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు హాజరుకానున్న నేపథ్యంలో వారు అధికారులకు పలు సూచనలు చేశారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, ప్రత్యామ్నాయంగా జనరేటర్ సిద్ధంగా ఉంచుకోవాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. మైదానాన్ని శుభ్రం చేసి వాటర్ ప్రూఫ్ టెంట్, కుర్చీలు వేయాలన్నారు. తాగునీరు ఏర్పాటు చేయాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. వాహన పార్కింగ్ స్థలాన్ని పరిశీలించి సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. విధులు కేటాయించిన సిబ్బంది ఏర్పాట్లను పర్యవేక్షించాలన్నారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీవో మంగీలాల్, డీఎస్పీ సంపత్‌రావు, తహసీల్దార్ సత్యనారాయణస్వామి, ఎంపీడీవో భాస్కర్ ఉన్నారు.

స్టేజ్ ఏర్పాటు పనులను పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్పీ

# బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు తాగించాలి

**భూపాలపల్లి ఐసీడీఎస్ సీడీపీవో అవంతి**

కృష్ణకాలనీ/ భూపాలపల్లి రూరల్/ గణపురం/ కాటారం, ఆగస్టు 2 : బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు తాగిస్తే ఆరోగ్యవంతంగా ఉంటుందని భూపాలపల్లి ఐసీడీఎస్ సీడీపీవో సీహెచ్ అవంతి అన్నారు. తల్లి పాల వారోత్సవాల్లో భాగంగా జిల్లాకేంద్రంలోని రెడ్డి కాలనీ-2 అంగన్‌వాడీ కేంద్రంలో తల్లి పాల వారోత్సవాలు నిర్వహించగా ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో పాల్గొని అంగన్‌వాడీ సెంటర్‌లో పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సీడీపీవో గర్భిణులు, బాలింతలు తీసుకోవాల్సిన పోషకాహారం, జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో 30వ వార్డు కౌన్సిలర్ మాడ కమలా లక్ష్మిరెడ్డి, సూపర్ వైజర్ అరుణ, అంగన్‌వాడీ టీచర్ సరితారాణి, ఆయా గీత, ఆశా వర్కర్ స్వరూప పాల్గొన్నారు. కారల్‌మార్క్స్ కాలనీ సెక్టార్ పరిధిలోని చత్రుప్పపల్లి, కాసీంపల్లి, రాంనాయక్ తండా అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో సూపర్ వైజర్ రజిత గర్భిణులు, బాలింతలకు తల్లి పాల ప్రాధాన్యతను వివరించారు. కార్యక్రమంలో టీచర్లు శవరంజని, కల్పన, జ్యోతి, ఆశా వర్కర్ వనిత, ఏఎన్ఎం సులోచన, కొప్పుల లలిత, ఆయా సరిత పాల్గొన్నారు. గణపురం మండలకేంద్రంలోని అంగన్‌వాడీ సెంటర్‌లో టీచర్ ఆదిమూల దేవకమ్మ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. మండలకేంద్రంలో ర్యాలీ నిర్వహించి తల్లిపాల విశిష్టతను బాలింతలకు వివరించారు. కాటారం మండలం దన్వాడ అంగన్‌వాడీ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు కారంగుల శ్రీలత, రజిత, గ్రామస్తులు పాల్గొన్నారు.

కృష్ణకాలనీ: ర్యాలీలో పాల్గొన్న అవంతి

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**SSC LONG MEMO MISSING**

★నేను, బాధిన వెలాంగని, తండ్రి: శ్రీనివాస్, DOB: 24-04-2003, పాఠశాల పేరు: ఫాతిమా బాలికోన్నత పాఠశాల. గత సంవత్సరం వరదల కారణంగా నేను నా Original SSC Long MEMO పోగొట్టుకోవడం జరిగింది. ఎవరికైనా దొరికితే క్రింది నంబరుకు తెలియజేయగలరు. **సెల్: 8121352421, 8328388552.**
NTW-000

**WANTED**

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-325779-All

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**For Classified Ads**
Please Contact...
9182777552 HANAMKONDA
9182777563
9182777618 WARANAGAL
9182777556 JAYASHANKAR BHUPALPALLY
9182777559 MULUGU
9182777135 JANGAON
9182777565 MAHABUBABAD
9182777557

## నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలి

మల్హార్, ఆగస్టు 2 : జెన్కో బొగ్గు గని తవ్వకాలతో డేంజర్ జోన్‌లో ఉన్న తమ గృహాలతో పాటు, మిగులు భూములు తీసుకొని నష్టపరిహారం చెల్లించాలని లేకపోతే నిర్వాసితులతో కలిసి పోరాటాలు చేస్తామని బీఆర్ఎస్ మాజీ జడ్పీటీసీ గోనె శ్రీనివాస్‌రావు, మాజీ ఎంపీటీసీ కల్పనా మొగిలి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు మాజీ ఎమ్మెల్యే పుట్ట మాధూకర్ నిర్వాసితులను జెన్‌కో సీఎండీ వద్దకు తీసుకెళ్లి పరిహారం విడుదలకు అనుమతి ఇప్పించారని తెలిపారు. అనంతరం 2024 ఫిబ్రవరిలో ఎంపీటీసీ రావుల కల్పన ఆధ్వర్యంలో శాంతియు ఆందదోళన చేపట్టగా పోలీసులు అదుపులో తీసుకున్నారన్నారు. ఈ క్రమంలో జెన్‌కో సీఈ సిద్ధయ్య జూన్‌లో పరిహారం ఇస్తామని హామీ ఇచ్చి ఆ ఊసే ఎత్తడంలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పరిహారం ఇవ్వాలని, లేకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆదోళనలు చేస్తామని హెచ్చరించారు. భూ నిర్వాసితుల సంఘం నాయకులు అక్కపాక సమ్మయ్య, మల్లేశ్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు మధుసూదన్‌రావు, సత్యనారాయణ, బొబ్బిలి రమేశ్, రాజయ్య, కామ బాపు, దేవురనేని రాజేశ్వర్‌రావు, తాడిచర్ల భూనిర్వాసితులు పాల్గొన్నారు.

## బొగ్గు బ్లాకుల వేలాన్ని విరమించు కోవాలి

భూపాలపల్లి రూరల్, ఆగస్టు 2 : బొగ్గు బ్లాక్‌ల వేలాన్ని వెంటనే విరమించుకోవాలని ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేశ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం కేటీకే 5 ఇంక్లైన్ గని ఆవరణంలో ఫిట్ సెక్రటరీ దోర్నాల తిరుపతి అధ్యక్షతన గేట్ మీటింగ్ నిర్వహించగా ఆయన హాజరై మాట్లాడారు. గత సంవత్సరం సింగరేణి లాభాల వాటాను వెంటనే ప్రకటించాలన్నారు. సింగరేణిలో నూతన బొగ్గు గనులు రాకుంటే సంస్థ మనుగడకే ప్రమాదమని, వెంటనే నూతన గనులను ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో బ్రాంచి సహాయ కార్యదర్శిలు ఎండీ ఆసిఫ్ పాషా, గురుజపెల్లి సుధాకర్‌రెడ్డి, యూనియన్ వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్, నూకల చంద్రమౌళి, పీ నారాయణమూర్తి పాల్గొన్నారు.

# లక్నవరాన్ని సందర్శించిన సీసీఎఫ్

డీఎఫ్‌వోతో మాట్లాడుతున్న సీపీఎఫ్ ప్రభాకర్

గోవిందరావుపేట, ఆగస్టు 2 : లక్నవరం సరస్సు, జింకల పార్కును కాళేశ్వరం జోన్ సీసీఎఫ్ ప్రభాకర్ శుక్రవారం పరిశీలించారు. ములుగు డీఎఫ్‌వో రామన్‌కిషన్ జాదవ్‌తో కలిసి ఆయన లక్నవరాన్ని పరిశీలించారు. బోట్‌లో షికారు చేశారు. అనంతరం అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నైన్ క్యాంపింగ్, స్లూస్ పాయింట్, లక్నవరం తూములను ఆయన పరిశీలించి, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై డీఎఫ్‌వోను అడిగి తెలుసుకున్నారు. లక్నవరం అందాలు చాలా అద్భుతంగా ఉన్నాయన్నారు. ఏకో టూరిజం ఆధ్వర్యంలో పర్యాటకుల కోసం మరిన్ని సౌకర్యాలు చేపట్టనున్నట్లు ఆయన వివరించారు. వారి వెంట రేంజ్ అధికారిణి మాధవి సీతల్, ఎఫ్ఎస్‌వో వేణుగోపాల్, బీట్ ఆఫీసర్ దీప్‌లాల్ ఉన్నారు.

## హైకోర్టును ఆశ్రయించిన బిల్ట్ కార్మికులు

మంగపేట ఆగస్టు 2: బిల్ట్ కర్మాగారంలో పని చేసిన తమకు వేతన సెటిల్‌మెంట్ ప్రక్రియలో తగిన న్యాయం జరుగలేదని కార్మికు లు హైకోర్టును ఆశ్రయించగా, శుక్రవారం కో ర్టు నుంచి బిల్ట్ యాజమాన్యంతో పాటు, లేబ ర్ కమిషనర్, వేతన సెటిల్‌మెంట్ జరిపిన ఎ న్‌సీఎల్‌టీ (నేషన ల్ కంపెనీ లా ట్రిబ్యునల్), ప్రస్తుతం ఫ్యాక్టరీలో పరిశ్రమ స్క్రాప్ తొలగిం పు పనులు చేస్తున్న సంస్థకు శుక్రవా రం నోటీసులు జారీ అయ్యాయి. కాగా కార్మికుడు యాదగిరి ద్వారా హైకోర్టు దృష్టికి వెళ్లిన పెం డింగ్ వేతనాలు, గ్రాట్యూటీ చెల్లింపు సమస్యపై పరిష్కారం లభిస్తుందో వేచిచూడాలి.

## దివ్యాంగులకు ఉపకరణాల గుర్తింపు శిబిరం

భూపాలపల్లి రూరల్, ఆగస్టు 2 : సమగ్ర శిక్ష తెలంగాణ ప్రభుత్వం విద్యాశాఖ, భారత కృత్రిమ అవయవాల నిర్మాణ సంస్థ ఆలింకో బెంగుళూరు వారి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని భవిత కేంద్రం ఆవరణలో శుక్రవారం దివ్యాంగులకు ఉపకరణాల నిర్ధారణ శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథిగా డీఈవో రాజేందర్ హాజరై మాట్లాడారు. డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించి 39 మంది విద్యార్థులకు వినికిడి యంత్రాలు, 20 మందికి వీల్ చైర్లు, 44 మంది ఎమ్మెస్ ఐడి కిట్లు అందజేయాలని నిర్ధారించినట్లు తెలిపారు.

చెట్లను తొలగింపజేస్తున్న పస్రా ఎస్సై

## జాతీయ రహదారిపై విరిగి పడ్డ చెట్లు

**స్తంభించిన రాకపోకలు**

గోవిందరావుపేట, ఆగస్టు 2 : గురువారం అర్ధరాత్రి ఒక్కసారిగా భారీగాలుతో కురిసిన వర్షానికి పస్రా సమీపంలోని జాతీయ రహదారిపై చెట్లు విరిగిపడ్డాయి. పస్రాలోని చెక్ పోస్టు సమీపంలో జాతీయ రహదారిపై చెట్లు పడిపోవడంతో అర్ధరాత్రి వాహనదారులు సుమారు గంట పాటు ఇబ్బందులు పడ్డారు. దీంతో స్థానికులు 100కు డయల్ చేసి ఫిర్యాదు చేయగా, పస్రా ఎస్సై కమలాకర్ వెంటనే స్పందించి జేసీబీతో చెట్లను తొలగించారు. దీంతో ప్రయాణికులు పస్రా పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఐటీఐలో ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి

వాజేడు/ఏటూరునాగారం, ఆగస్టు 2 : ఏటూరునాగారం, వాజేడు ప్రభుత్వం, ప్రైవేటు ఐటీఐల్లో ఈ విద్యా సంవత్సరానికి గాను ఖాళీ ఉన్న సీట్లను భర్తీ చేసేందుకు మూడో విడుత దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాళ్లు జగన్‌మోహన్ రెడ్డి, శేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 12లోగా దరఖాస్తులు అందజేయాలని కోరారు. ఎలక్ట్రీషియన్, డీజిల్ మెకానిక్, వెల్డర్, ఫిట్టర్, డ్రాఫ్ట్‌మెన్ సివిల్ విభాగంలో సీట్లు ఖాళీ ఉన్నట్లు ఆయన తెలిపారు.

**బీఈడీ కళాశాలలో ప్రవేశానికి..**

ఏటూరునాగారం, ఆగస్టు 2 : భద్రాచలం ఐటీడీఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బీఈడీ కళాశాలలో ఈ విద్యాసంవత్సర ప్రవేశం కోసం షెడ్యూల్డ్ ప్రాంత గిరిజన అభ్యర్థుల నుంచి దరఖాస్తు చేసుకోవాలని స్థానిక ఐటీడీఏ గిరిజన సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ పోచం ఒక ప్రకటనలో తెలిపారు. షెడ్యూల్డ్ ప్రాంతానికి చెందిన గిరిజనులు డిగ్రీలో 40 శాతం మార్కులు సాధించి ఉండాలన్నారు. ఐటీడీఏ కార్యాలయంలో దరఖాస్తులు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ నెల 23వ తేదీలోగా దరఖాస్తు అందజేయాలని ఆయన తెలిపారు. మరిన్ని వివరాలకు బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ వీరునాయక్ ఫోన్ నంబర్ 8978477345ను సంప్రదించాలని స